Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 4 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD





# కంచ భూములపై సుప్రీం కన్నెర్ర

## గచ్చిబౌలిలో ప్రభుత్వ చర్యలన్నీ నిలిపివేయాలి.. పర్యావరణ విధ్వంసం తీవ్ర అంశం

## మూడురోజుల్లోనే వంద ఎకరాల్లో చెట్లను నరకాల్సిన అవసరం ఏంటి!

## చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకుంటారా?.. సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఏం చేస్తున్నారు?



- ప్రతివాదిగా సీఎస్‌ను చేర్చిన అత్యున్నత న్యాయస్థానం
- తమ ప్రశ్నలకు సీఎస్ జవాబు చెప్పాలని ఆదేశం
- భూముల వ్యవహారంపై నిపుణుల కమిటీ వేసి
- ఆరు నెలల్లో నివేదిక ఇవ్వాలని మధ్యంతర ఉత్తర్వు
- తదుపరి విచారణ ఈ నెల 16కు వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో ప్రభు త్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. పర్యావరణ విధ్వంసం చాలా తీవ్రమైన విషయమన్న అత్యున్నత న్యాయస్థానం.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారా? అంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. 400 ఎకరాల భూములపై అధ్యయనానికి నెల రోజుల్లో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని.. ఈ కమిటీ ఆరు నెలల్లో నివేదిక సమర్పించాలని పేర్కొంది. అప్పటివరకు చెట్ల నరికివేతను ఆపాలంటూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మూడు రోజుల వ్యవధిలోనే వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మాములు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. కేసులో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది. వరుసగా మూడురోజులు సెలువులు – మిగతా 2వ పేజీలో ▶



# సీటేసిన హెచ్‌సీయూ!

## 'కంచ గచ్చిబౌలి'పై సుప్రీంలో అనుకూల తీర్పుతో అంబరాన్నంటిన విద్యార్థుల సంబురాలు

- అంతకుముందు హెచ్‌సీయూ రెండో గేట్ వద్ద విద్యార్థుల నిరసన
- వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియెట్
- ముందస్తు అరెస్టులతో ఉద్రిక్తత
- హెచ్‌సీయూ క్యాంపస్‌లో పీహెచ్‌డీ విద్యార్థి ఆమరణ నిరాహార దీక్ష

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 3/శేరిలింగంపల్లి: హెచ్‌సీయూ కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను ఆపేయాలంటూ గురువారం సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలతో యూనివర్సిటీ విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు తమ పోరాటానికి దక్కిన తొలి విజయంగా పేర్కొంటూ విద్యార్థులు సంబురాలు చేసుకున్నారు. యూనివర్సిటీలో డప్పుల దరువులతో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. సుప్రీం కోర్టు తీర్పుకు ముందు ఏబీవీపీ, పలు విద్యార్థి సంఘాల నేతలు మరోసారి హెచ్‌సీయూను ముట్టడించారు. దీంతో హెచ్‌సీయూ రెండో గేటు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కంచ గచ్చిబౌలి భూముల ను పరిరక్షించాలని కోరారు. రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ కాంగ్రెస్ సర్కారుపై –మిగతా 2వ పేజీలో

# గచ్చిబౌలి భూములను ఎవరూ కొనద్దు!

## వచ్చేసారి అధికారంలోకి వచ్చేది మేమే..

## ఆ భూములను తిరిగి హెచ్‌సీయూకు ఇచ్చేస్తాం..

## ఎకో పార్క్ నిర్మిస్తాం..: కేటీఆర్




**హైదరాబాద్, ఏప్రిల్ 3:** 'రంగారెడ్డి జిల్లా కంచ గచ్చి బౌలి పరిధిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎవరూ కొనద్దు. వచ్చేసారి బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుంది. ఆ భూములను తిరిగి హెచ్‌సీయూకు అప్పగిస్తాం. అక్కడ అందమైన ఎకో పార్క్ నిర్మించి హెచ్‌సీయూ విద్యార్థులతోపాటు నగరవాసులకు బహుమతిగా అందిస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి విసిరే బిస్కెట్లకు ఆశపడితే భూములు కొన్నవారు నష్టపోతారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహానగరవాసులు మాకు మద్దతు పలికారని, ఎక్కువ ఎక్కువ సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. మొత్తంగా కాంగ్రెస్‌ను తుంగలో తొక్కారని నొక్కి చెప్పారు. నగరవాసుల ఆరోగ్య పరిరక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని, అందుకే జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు హెచ్‌సీయూ భూములను ప్రభుత్వం విక్రయించకుండా అడ్డుకుంటుందని తేల్చిచెప్పారు. ఢిల్లీవాసులు ఇప్పటికే కాలుష్యం బారిన పడ్డారని, అక్కడ మెజార్టీ ప్రజలు మాస్కులు ధరించి బయటకు వస్తారని తెలిపారు. ఆ పరిస్థితి హైదరాబాద్‌వాసులకు రావొద్దనేదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం హయాంలో కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు నిర్మించేందుకు ప్రయత్నాలు జరిగాయని, ఆ ప్రక్రియ టెండర్ల వరకు వచ్చిందని గుర్తుచేశారు. కానీ.. ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఫ్లైఓవర్ పనులను నిలిపివేశామని గుర్తుచేశారు.

### సెల్యూట్ టు స్టూడెంట్స్..

గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం వర్సిటీ విద్యార్థులు పోరాటానికి తాను సెల్యూట్ చేస్తున్నానని, వారి పోరాటం తమలో స్ఫూర్తి –మిగతా 2వ పేజీలో




# భారత్‌పై -ట్రంప్ టారిఫ్ 27%

## ప్రతీ దేశంపై కనీసం 10% సుంకం

- కాంబోడియాపై అత్యధికంగా 49 శాతం
- మోదీ గొప్ప మిత్రుడే కానీ సరిగ్గా వ్యవహరించడం లేదు!
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- టారిఫ్ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాం: భారత్



# ఎన్నికలు ఎప్పుడొచ్చినా 100 సీట్లు మనవే!

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**కరీంనగర్, ఆదిలాబాద్ పార్టీ నేతలతో ప్రత్యేక సమావేశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చి నా 100 సీట్లు మనవే. బీఫారం తీసుకున్న ప్రతిఒక్కరి గెలుపు ఖాయం' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 27న పార్టీ రజతోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన నేతలతో గురువారం ఆయన –మిగతా 2వ పేజీలో

# క్యాబినెట్ విస్తరణ ఎప్పుడు ?



## ఊరిస్తూ.. ఉసూరుమనిపిస్తున్న అధిష్ఠానం

## కుల సమీకరణాలు తేల్చేందుకు తర్జన భర్జన

## కాంగ్రెస్ వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠ

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** కొంతకాలం నుంచి తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ హాట్ టాపిక్‌గా మారింది. ఎవరెవరికి 'అమాత్య' పదవులు దక్కుతాయోననే చర్చ సర్వత్రా సాగింది. కొందరు ఆశావహులైతే 'నాకు మంత్రి పదవి వస్తుందంటే.. నాకు వస్తుంది' అంటూ బహిరంగంగానే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా ఒకవైపు అయితే.. నాణేనికి మరోవైపు అన్నట్టు.. తెర వెనుక కథ వేరే నడుస్తున్నట్టు తెలిసింది. పార్టీ అధిష్ఠానం సామాజిక న్యాయం అనే సూత్రాన్ని పాటించాలని యోచిస్తున్నట్లు, ఒక సామాజిక వర్గానికి న్యాయం చేస్తే.. మరొక సామాజిక వర్గానికి అన్యాయం చేసినట్లవుతుందని తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. ఇలా మంత్రి వర్గ విస్తరణ సంగతి 'ఒక అడుగు ముందుకు పడితే.. పది అడుగులు వెనక్కి' అన్నట్లు సాగుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.

### రెడ్డి సామాజిక వర్గం నుంచి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయింది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు 11 మంది మంత్రులు క్యాబినెట్‌లో కొనసాగుతున్నారు. వీరుకాక మరో ఆరుగురికి మంత్రివర్గంలో చోటివ్వాలని పార్టీ భావిస్తున్నది. ప్రస్తుతం క్యాబినెట్‌లో ఒక్క రెడ్డి సామాజికవర్గం నుంచే సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 4 ఏప్రిల్, 2025

# క్యాబినెట్ విస్తరణ ఎప్పుడు?

మొదటి పేజీ తరువాయి

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినప్పటికీ.. అదే సామాజికవర్గం నుంచి పలువురు మంత్రి పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి కోసం పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. నిజాబాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ఈ క్యాబినెట్‌లో చోటు లేకపోయిందని, కనీసం మంత్రివర్గ విస్తరణలోనైనా జిల్లా ప్రజాప్రతినిధులకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్ బలంగా వినిపిస్తున్నది.

**కోమటిరెడ్డి కుటుంబం నుంచి ఇద్దరికా?**

ఇప్పటికే ఉమ్మడి నల్లగొండలో రెడ్డి సామాజికవర్గం నుంచి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక ఇదే జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి కట్టబెడితే ఒకే కుటుంబంలో ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. అంతేకాదు.. ఈ జిల్లా నుంచి రెడ్డి సామాజిక వర్గానికే మూడు మంత్రి పదవులు కేటాయించినట్లవుతుంది. దీంతో అధిష్ఠానం ఒకపట్టాన నిర్ణయం తీసుకోలేకపోతున్నదని సమాచారం.

**లంబాడీ, మాదిగలకు చోటివ్వాలని డిమాండ్..**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఖాయమనే చర్చ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఇప్పటికే మాల సామాజికవర్గం నుంచి డిప్యూటీ సీఎంగా మల్లు భట్టివిక్రమార్క, స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ పదవులు పొందారు. ఇప్పుడు అదే సామజిక వర్గానికి చెందిన వివేక్‌కు మంత్రిపదవి ఇస్తే.. మాదిగల నుంచి వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందనే భయం అధిష్ఠానాన్ని వెంటాడుతోంది. తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గాల్లో ఒకటైన మాదిగ సామాజిక వర్గం నుంచి ఒక దామోదర రాజనర్సింహకు మాత్రమే మంత్రివర్గంలో చోటుదక్కిందని, మంత్రి విస్తరణలో మరికొందరికి చోటు కల్పించాలనే డిమాండ్ ఇప్పటికే షురూ అయింది. అలాగే ఎస్టీ సామాజిక వర్గం నుంచి మంత్రిగా సీతక్కకు పదవి దక్కింది. ఈ నేపథ్యంలో లంబాడీ సామాజిక వర్గం నుంచి కూడా ఒకరికి అవకాశం ఇవ్వాలనే డిమాండ్‌ను కొందరు లేవనెత్తారు.

**బీసీలకు రెండు మంత్రి పదవులు?**

మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు బీసీలకు చోటు కల్పించాలని ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ గట్టిగా పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఈ డిమాండ్‌ను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం బీసీ సామాజికవర్గాల నుంచి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవులు దక్కాయి. ఇప్పుడు మంత్రివిస్తరణ అంటూ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అవకాశం దక్కుతుందనే ప్రచారం జరుగుతున్నది. మరోవైపు మైనార్టీ వర్గానికి సైతం అవకాశం ఉంటుందని పీసీసీ చీఫ్ ఇటీవల చూచాయిగా ప్రస్తావించడం ఆ వర్గాల్లో కొత్త ఆశలు రేపింది. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ముస్లిం మైనార్టీ వర్గం నుంచి ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం లేదు. కానీ.. ఇటీవల గవర్నర్ కోటాలో అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీ పదవి సాధించారు. ఒకవేళ మైనార్టీవర్గానికి ఛాన్స్ అంటూ వస్తే.. మంత్రి పదవి సంగతేంటో అధిష్ఠానమే తేల్చాల్సి ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి ఒక్కరికైనా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, ఆ జిల్లాకు మంత్రివర్గంలోచోటు ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సైతం కోరుతున్నారు.

**అవసరమైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: మల్‌రెడ్డి రంగారెడ్డి**

రాష్ట్ర జనాభాలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోనే ఉంటుందని, అలాంటి జిల్లాల నుంచి మంత్రివర్గంలో ఒకరికైనా చోటు కల్పించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో ఈ రెండు జిల్లాల నుంచి కనీసం 4 6 మందికి మంత్రి పదవులు దక్కేవని, మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణాలు ఎమైనా అడ్డు వస్తే, తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేస్తున్నారు. అధిష్ఠానం సూచించిన వ్యక్తిని బరిలో దింపి గెలిపిస్తానన్నారు.

# గచ్చిబౌలి భూములను ఎవరూ కొనద్దు!

మొదటి పేజీ తరువాయి

నింపిందని కేటీఆర్ కొనియాడారు. పది రోజులుగా విద్యార్థులు పోరాడుతుంటే కనీసం వారితో చర్చలు జరిపేందుకైనా సర్కార్ ముందుకు రాకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.పోరాటం చేస్తున్న విద్యార్థులను గుంటనక్కలు, పేయిడ్ బ్యాచ్ అనడం సీఎం రేవంత్, మంత్రుల అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. విద్యార్థినుల జుట్టు పట్టుకొని ఈడ్చుకెళ్లడం, వస్త్రాలు చించడమే ప్రజా పాలనా? అని సీఎంను ప్రశ్నించారు. 'గచ్చిబౌలి భూముల్లో వన్యప్రాణులే లేవు. సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన చిత్రాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చిత్రాలు' అనడం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృత్రిమ మేధను బయట పెట్టిందని ఎద్దేవా చేశారు. వేరే రాష్ట్రాల నుంచి హెచ్‌సీయూలో చదువుకుంటున్న విద్యార్థులు సైతం హైదరాబాద్‌పై ప్రేమ పెంచుకున్నారని, అందుకే వారు కూడా పోరాటంలో భాగస్వాములయ్యారని కొనియాడారు. హైదరాబాద్‌పై వారికున్న ప్రేమలో ఇసుమంతైనా సీఎం రేవంత్‌రెడ్డికి లేదని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి బాస్ కాదని, ఓ పెద్దపాలేరు మాత్రమేన్నారు. ప్రజాప్రతినిధులు ఎవరైనా ప్రజా సేవకులు మాత్రమేనని గుర్తుచేశారు. ప్రజల సొమ్ముకు ప్రభుత్వ పెద్దలు కేవలం ధర్మకర్తలు మాత్రమేనని అభిప్రాయపడ్డారు. 'రోజుకు 18 గంటలు పని చేస్తున్నా..' అని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డి రియల్‌ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా, ఒక తండ్రిలా భవిష్యత్ తరాల మీద సోయితోని ఆలోచించాలని హితవు పలికారు.

**వెనక్కి తగ్గపోతే మార్చ్‌ఫాస్ట్..**

ప్రభుత్వం ఇప్పటికైనా నిర్ణయాన్ని తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే హైదరాబాద్‌వాసులు, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు, పార్టీ నేతుల మార్చ్‌ఫాస్ట్ చేస్తామని హెచ్చరించారు. భూముల విక్రయంపై ఇప్పటికే తమ పార్టీకి చెందిన ఎంపీలు రాజ్యసభలో లేవనేత్తారని, ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారన్నారు. ఇప్పటికైనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్‌సీయూకు విచ్చేయాలని, విద్యార్థులను స్వయంగా కలిసి మాట్లాడాలని పిలుపునిచ్చారు. రోహిత్ వేముల బలవన్మరణానికి పాల్పడినప్పుడు రాహుల్‌గాంధీ హెచ్‌సీయూకు వచ్చారని, అప్పుడు తమ ప్రభుత్వమే అధికారంలో ఉందని గుర్తుచేశారు. రాహుల్‌కు తాము కట్టుదిట్టమైన భద్రత కల్పించామన్నారు. వర్సిటీలో ఆయన నిరసన తెలిపేందుకు అన్నిరకాలుగా సహకరించామన్నారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఒక తప్పిపోయిన నేతగా, పొలిటికల్ టూరిస్ట్‌గా మారిపోయారని అని ఎద్దేవా చేశారు. కేంద్ర మంతి బండి సంజయ్ అప్పుడప్పుడు పార్లమెంట్‌కు వెళ్లి భారత ప్రభుత్వ నివేదికలన్నింటినీ చదివితే బాగుంటుందని, టైం పాస్‌గా కేంద్ర ప్రభుత్వంలో ఉంటామంటే ఆయనకంత మంచిది కాదని హితవు పలికారు.

**అర్ధరాత్రి పనులు ఎందుకు?**

గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూమి అని చెప్తున్న ప్రభుత్వ పెద్దలు, అర్ధరాత్రి దొంగల్లా బుల్డోజర్లు పంపించడం ఎందుకని నిలదీశారు. కోర్టు సెలవులను చూసుకొని మరీ విధ్వంసం సృష్టించడమేంటని కేటీఆర్ మండిపడ్డారు. శని, ఆదివారాలు ప్రజల మీదకు బుల్డోజర్లు వెళ్తున్నాయని హైకోర్టు, సుప్రీం కోర్టులు తలంటినా ప్రభుత్వానికి బుద్ధి రాదా..? ఇంగితం రాదా? అంటూ ప్రశ్నించారు. ఫుట్‌బాల్ ఆడడానికి వెళ్లిన రేవంత్‌రెడ్డి.. తర్వాత భూములను క్యాష్ చేసుకునేందుకు కొత్త ఆట మొదలుపెట్టారని ఆరోపించారు. పశ్చిమ హైదరాబాద్‌కు కంచ గచ్చిబౌలి భూములు ఊపిరితిత్తుల లాంటివని అభివర్ణించారు.

# కంచ భూములపై సుప్రీం కన్నెర్ర

మొదటి పేజీ తరువాయి

రావడంతో పోలీసుల సాయంతో హెచ్‌సీయూ భూముల్లో పెద్దఎత్తున చెట్లను నరికేశారంటూ సుప్రీంకోర్టుకు ఫిర్యాదు అందింది. ఈ అంశంపై సుప్రీంలో గురువారం విచారణ జరిగింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పం పారు. ఈ నివేదికను పరిశీలించిన న్యాయస్థానం.. మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం అమికస్ క్యూరీ పరమేశ్వరన్.. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందుం చగా వాటినీ పరిశీలించింది. దీనిని సుమోటో కేసుగా స్వీకరించింది. 'వందల వాహనాలను మొహరించి మూడురోజులలోనే అంత అత్యవసరంగా వంద ఎకరాల్లో చెట్లను నరకాల్సిన అవసరం ఏముంది? ఇంత జరుగుతున్నా సీఎస్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఏం చేస్తున్నారు? పర్యావరణ విధ్వంసంపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నా ఇలా ఎలా చేస్తారు? చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారా? ఇది చాలా తీవ్రమైన విషయం.. అవసరమైతే సీఎస్‌పై తీవ్ర చర్యలు తీసుకుంటాం' అంటూ పేర్కొంది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా అని నిలదీసింది. పర్యావరణ ప్రభావ సర్టిఫికెట్ తీసుకున్నారా? ఫారెస్ట్ విభాగం నుంచి అనుమతులున్నాయా? అని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించింది. వందల కొద్ది యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఎంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. తెలంగాణ ప్రభుత్వం గతనెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ అంశంపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది. హెచ్‌సీయూ భూములపై తెలంగాణ ప్రభుత్వం వేసిన కమిటీ నుంచి జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో పాటు పలువురు అధికారులను తొలగించింది.

**సుప్రీం ఆదేశాలతో నివేదిక పంపిన హైకోర్టు రిజిస్ట్రార్**

కంచ గచ్చిబౌలి 400 ఎకరాల వ్యవహారమై గురువారం ఉదయం అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ప్ర భుత్వం విక్రయించాలనుకుంటున్న కం చ గచ్చిబౌలి భూములను వెంటనే సందర్శించాలని, మధ్యాహ్నం 3.30లోపు నివే దిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను అత్యున్నత న్యాయస్థానం ఆదే శించింది. నివేదిక అందగానే సాయంత్రం 4 గంటలకు విచారణ చేపట్టింది. వాదన ల సందర్భంగా 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలో ఉందని ప్రభుత్వ తరపు న్యా యవాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అటవీభూమి అని ఆధారాలు లేవని కో ర్టుకు తెలిపారు. అయినప్పటికీ పర్యావర ణ విధ్వంసాన్ని చూస్తూ ఊరుకోబోమని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా ఉద్ఘాటించింది. మరోసారి ఇరువైపుల వాదన లు విన్న ధర్మాసనం ప్రభుత్వ చర్యలు అన్నీ నిలుపదల చేయాలని ఆదేశించింది.

# భారత్‌పై -ట్రంప్ టారిఫ్ 27%

**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల బాంబు పేల్చారు. అమెరికాకు ఎగుమతయ్యే ఉత్పత్తులపై దేశా లను బట్టి 10 శాతం నుంచి 49 శాతం వరకూ సుంకాలు ప్రకటించారు. కొలంబియా, చిలీ వంటి కొన్ని దేశాల ఉత్పత్తులపై 10 శాతం దిగుమతి సుంకాలను విధించిన ట్రంప్ కాంబోడియాపై అత్యధికంగా 49 శాతం టారిఫ్‌ను విధించారు. ఈ క్రమంలోనే భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే ఉత్పత్తులపై 27 శాతం సుంకా లు విధిస్తున్నట్టు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. భారత కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి 1.30 గంటలకు వాషింగ్టన్ డీసీలోని వైట్‌హౌస్ రోజ్‌గార్డెన్‌లో పలు దేశాలపై విధించే టారిఫ్‌లకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ అమెరికా ఉత్పత్తులపై కొన్ని దేశాలు అధిక సుంకాలు విధిస్తున్నాయన్నారు. అయితే పలు దేశాలు తమ ఉత్పత్తులపై విధించే సుంకాల్లో సగం మేర మాత్రమే తాము ఆయా దేశాలపై విధిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ తనకు గొప్ప మిత్రుడు అయినప్పటికీ అమెరికా విషయంలో సరిగా వ్యవహరించడంలేదని ఆరోపించారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ 52 శాతం మేర సుంకాలు విధిస్తున్నందున భారత ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ విధిస్తున్నట్టు ప్రకటించారు. చాలా సందర్భాల్లో వాణిజ్య పరంగా శత్రువు కంటే మిత్రుడు అధ్వాన్నంగా ఉంటాడని ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య లోటులను ఇకపై కేవలం ఆర్థిక సమస్యలు మాత్రమే కాదన్న ఆయన వాటిని జాతీయ అత్యావసర పరిస్థితిగా అభివర్ణించారు. అయితే వైట్‌హౌస్ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో మాత్రం భారత్‌పై 27శాతం సుంకాలు విధిస్తున్నట్టు పేర్కొంది. ఇదిలా ఉంటే ఈ ప్రతీకార సుంకాలు ఏప్రిల్ 9 అర్ధరాత్రి నుంచి అమలులోకి రానున్నట్టు వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై భారత వాణిజ్యశాఖ స్పందించింది. సుంకాల వల్ల తలెత్తే పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్టు ఓ ప్రకటనలో వెల్లడించింది. పారిశ్రామిక వర్గాలతోపాటు అన్ని భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్నట్టు పేర్కొంది. అలాగే అమెరికా సుంకాల వల్ల కలిగే ప్రయోజనాలను కూడా అంచనా వేయనున్నట్టు తెలిపింది.

# 2028 వరకు వేచి చూడాల్సిందేనా?

**సాక్షి, న్యూఢిల్లీ:** 'ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడి 14 నెలలు అవుతోంది. ఇది సరిపోదూ అన్నట్లు ఇంకా మరింత సమయం అడుగుతున్నారు?. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేందుకు 2028 జనవరి వరకు వేచి చూడాల్సిందేనా?. ఇదేనా మీ దృష్టిలో రీజనబుల్ టైం అంటే?'అంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రజాస్వామ్యంలో ఉన్నామనే విషయాన్ని న్యాయవాదులు మర్చిపోతే ఎలా? అంటూ చురకలు వేసింది. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంపై పలువురు ఇతర ఎమ్మెల్యేలు దాఖలు చేసిన ఎస్ఎల్‌పీ, రిట్ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీలతో కూడిన ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. స్పీకర్ కార్యదర్శి తరపున అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు విన్పించారు. ఎస్ఎల్పీపై సీనియర్ న్యాయవాది ఆర్యమా సుందరం, రిట్ పిటిషన్‌పై దామ శేషాద్రినాయుడు, పి.మోహిత్‌రావులు వాదనలు వినిపించారు. సింఘ్వీ సుదీర్ఘ వాదనలను విన్న తర్వాత ధర్మాసనం తీర్పును 8 వారాలకు రిజర్వ్ చేసింది.

స్పీకర్‌కు తుపాకీ గురిపెట్టి నిర్ణయం తీసుకోమనలేం..

ఈ ఫిరాయింపులపై స్పీకర్, స్పీకర్ కార్యాలయం స్పందించేందుకు మరికొంత సమయం కావాలంటూ సింఘ్వీ ఆరంభంలోనే అభ్యర్థించారు. 'స్పీకర్ తలకు తుపాకీ గురిపెట్టి నిర్ణయం తీసుకోమనలేం..'అని ఆయన అన్నారు. దీనికి జస్టిస్ గవాయి స్పందిస్తూ.. 'రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కోర్టుపై ఉందనే విషయాన్ని గుర్తించండి. రెస్పాండెంట్ల వాదనలో వైరుధ్యాలను కూడా కోర్టు ఎత్తి చూపింది. మీ దృష్టిలో రీజనబుల్ సమయం అంటే ఎంతో ఇప్పటికైనా చెబుతారా..?'అని ప్రశ్నించారు. దీంతో 'సహేతుకమైన కాలం'అనేది స్పీకర్ నిర్ణయించాలని, ఆరు నెలల సమయం సరిపోతుందని సింఘ్వీ అన్నారు.

**'ఇబ్బందికరంగా న్యాయవాదుల తీరు'**

అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి నాలుగు వారాల్లో ఒక షెడ్యూల్ నిర్ణయించాలని స్పీకర్‌ను సింగిల్ బెంచ్ ఆదేశించిన విషయం మర్చిపోవద్దని జస్టిస్ గవాయి అన్నారు. 'కోర్టు జోక్యం చేసుకునే వరకు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ కాలేదు'అని ఆర్యమా సుందరం చెప్పారు. 'సహేతుక సమయం'లో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని మరోసారి సింఘ్వీ చెబుతుండగా.. జస్టిస్ గవాయి అడ్డుకున్నారు. 'ప్రత్యేకంగా ఇటువంటి కేసుల్లో న్యాయవాదులు వ్యవహరిస్తున్న తీరు న్యాయస్థానాలకు ఇబ్బందికరంగా ఉంటోంది..'అంటూ అసహనం వ్యక్తం చేశారు.

# జోరు వాన

- రాష్ట్రవ్యాప్తంగా దంచికొట్టిన వర్షం
- నాగర్‌కర్నూల్‌లో పిడుగుపాటుకు ఇద్దరు,
- గజ్వేల్‌లో గోడకూలి ఒకరి మృతి
- పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న మామిడి తోటలు, వరి పంట
- అత్యధికంగా సంస్థాన్‌నారాయణ్‌పూర్‌లో 9.సెం.మీ.ల
- నిలిచిన నీరు.. భారీగా ట్రాఫిక్ జామ్
- రెండురోజులు వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి: సీఎం

**సిటీబ్యూరో, ఏప్రిల్ 3):** రాష్ట్రంలో గురువారం సాయంత్రం హైదరాబాద్ నగరంతోపాటు పలు జిల్లాల్లో వర్షం దంచి కొట్టిం ది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామా రెడ్డి, మహబూబ్‌నగర్‌తోపాటు హైదరాబాద్ నగరంలోనూ 40 నుంచి 50 కి. మీ.ల వేగంతో ఈదురుగాలులతో వర్షం కురిసింది. రాష్ట్రంలోనే అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయన్‌పూర్‌లో . సెం.మీ.ల వర్షా పాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో మామిడి తోటలు, వరి పంటలు దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. కొన్ని రోజులుగా ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు గురువారం కురిసిన అకాల వర్షంతో ఉపశమనం లభించింది.

# ముస్లింలు బాగుపడతారు

- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్
- ఇప్పటికే బిల్లును ఆమోదించిన లోక్‌సభ
- పెద్దల సభలో కూడా వాడీవేడి చర్చ
- రాజీనామా చేసిన జేడీ(యూ) నేతలు
- యూటర్న్ తీసుకున్న నవీన్ పట్నాయక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** వక్ఫ్ సవరణ బిల్లు 2025 వల్ల పేద ముస్లింలు బాగుపడతారని కేంద్ర మైనార్టీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నా రు. ఈ బిల్లు గురించి గురువారం రాజ్యసభలో కూలంకుషంగా చర్చ జరిగింది. బుధవారం గంటల కొద్దీ చర్చించిన తర్వాత ఈ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. గురువారం కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. పలువురు మాట్లాడారు. జేపీసీలో కేవలం బీజేపీ ఎంపీల అభిప్రాయాలే పరిగణలోకి తీసుకున్నారని, ప్రతిపక్ష ఎంపీలు ఏం చెప్పినా విస్మరించారని కాంగ్రెస్ ఎంపీ నసీర్ హుస్సేన్ ఆరోపించారు. కాంగ్రెస్ తన హయాంలో ముస్లిం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చిందని నడ్డా ఆరోపించారు. ముస్లింలను వేధించేందుకే బీజేపీ పార్టీ ఈ బిల్లు తీసుకొచ్చిందని ఖర్గే అనగా.. అమిత్ షా మధ్యలో కలుగజేసుకున్నారు. రాజ్యసభలో చర్చ సందర్భంగా 37 మంది సభ్యులు మాట్లాడేందుకు అవకాశం కల్పించారు.

**పేద ముస్లింలు బాగుపడతారు:** బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిన తర్వాత కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడారు. 'మనం కనుక వక్ఫ్ ఆస్తులను సక్రమంగా అభివృద్ధి చేస్తే కోట్ల మంది పేద ముస్లింలు బాగుపడతారు. కొత్త బిల్లుకు ''ఉమీద్'' అనే పేరును నిర్ణయించాం. సచార్ కమిటీ సిఫారసులు కూడా ఈ బిల్లులో పొందుపరిచాం. ఈ బిల్లుపై విపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి.

# సీటేసిన హెచ్‌సీయూ!

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళన సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర తోపు లాట జరిగింది. పలువురు విద్యార్థి నేతలకు స్వల్ప గాయాలయ్యాయి.

**పీహెచ్‌డీ విద్యార్థి ఆమరణ దీక్ష**

భూముల వేలాన్ని ఆపాలంటూ హెచ్‌సీయూకు చెందిన పీహెచ్‌డీ విద్యార్థి యుగంధర్ ఆమరణ నిరాహారదీక్షకు దిగా రు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గేవరకు దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు. బుధవారం అర్ధరాత్రి హెచ్‌సీయూ మెడికల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో యుగంధర్‌కు హెచ్‌సీయూ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. యుగంధర్ ఆరో గ్యం గా ఉన్నాడని నిర్ధారించి నిరాహార దీక్షకు అనుమతినిచ్చారు. సుప్రీం కోర్టులో అనుకూల తీర్పు రావడంతో పీహెచ్‌డీ విద్యార్థి తన దీక్షను విరమించుకున్నారు.

**హెచ్‌సీయూకు హైకోర్టు రిజిస్ట్రార్**

హెచ్‌సీయూలో జరుగుతున్న ఆందోళనలు, చెట్ల నరికివేతకు సంబంధించి అక్కడ నెలకొన్న వాస్తవ పరిస్థితులపై మధ్యాహ్నం 3:30 గంటల వరకు నివేదిక ఇవ్వాలన్న సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులపై ఆరా తీశారు.

**వామపక్ష విద్యార్థుల సంఘాల చలో సెక్రటేరియెట్**

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలని, ఓయూలో ఆందోళనలను నిషేధిస్తూ వర్సిటీ అధికారులు ఇచ్చిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ(వీ) సంఘాలు చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చాయి. దీంతో సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. సచివాలయానికి నాలుగు దిక్కు లా పోలీసులు భారీగా మోహరించారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఉదయం ట్యాం క్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు విద్యార్థి సంఘాల నాయకులు ఒక్కసారిగా దూసుకొచ్చారు. అక్కడి నుంచి సెక్రటేరియట్ వైపు దూసుకెళ్లారు. వీరిని అడ్డుకున్న పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు మహేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ తదితరులు ఉన్నారు.



**ముందస్తు అరెస్టులు**

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి ఉదయ్ సహా పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సచివాలయ ముట్టడికి యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఓయూ కమిటీ కార్యదర్శి నెల్లి సత్యం మాట్లాడుతూ హెచ్‌సీయూ భూములను, ఓయూలో విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా 100 సీట్లు మనవే!

మొదటి పేజీ తరువాయి

ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి, ఆలపిం చిన పాటల లోగోను ఆవిష్కరించా రు. అనంతరం కేసీఆర్ మాట్లాడు తూ.. ఇటీవల ఓ సంస్థ రంగారెడ్డి, హైదరాబాద్ మినహా 90 నియోజకవర్గాల్లో ప్రత్యేక సర్వే చేయించిం దని, ఆ సర్వేలో బీఆర్ఎస్ 76 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని తేలిందని వెల్లడించారు. ఒకటి రెండు చోట్ల బీజేపీ గెలిచినా, బీఆర్ఎస్ ఆ సీట్లను లెక్కచేయాల్సిన అవసరంలేదన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల మధ్యే ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో మహిళల నాయకత్వాన్ని, యువత నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు అవినీతి అక్రమాలను ఆధారాలతో బయటపెడతాం

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




కూకట్‌పల్లి, ఏప్రిల్ 3(వాయిస్ టుడే) పది సంవత్సరాల టిఆర్ఎస్ గవర్నమెంట్ లో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. హెచ్సీయు భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. కూకట్ పల్లి శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు హెచ్సీయు భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం ముఖ్యమంత్రిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత 10 ఏళ్లలో కూకట్ పల్లి నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, శిఖం భూములు చివరకు నాలాలను సైతం వదలకుండా కబ్జా చేసాడని వీటన్నింటి వ్యవహారం బయటకు తీస్తామని ఎమ్మెల్యే తీరును ఎండగడ తామని రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి చెందిన ప్రతి ఇంచు భూమిని కాపాడుకుంటున్నామని, హౌసింగ్ బోర్డ్ కు చెందిన ప్రతి కాళీ స్థలానికి ఫెన్సింగ్ వేస్తున్నామన్నారు. యూనివర్సిటీకి చెందిన ఒక అడుగు భూమి కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఆందోళన విరమించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పేరుతో 1200 మంది విద్యార్థులను బలిగొన్న చరిత్ర టిఆర్ఎస్ దేనని ఇప్పుడు కూడా హెచ్సీయు విద్యార్థులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందన్నారు. హెచ్సీయు భూమి వివాదంపై టిఆర్ఎస్, బీజేపి విధానాలపై రమేష్ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం 16 గంటలు పనిచేస్తున్నారని, పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు శిక్షణ దేశంలోనే ఎక్కడా లేని విధంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు కేవలం నోటిమాటలకే పరిమితమయ్యాయని రమేష్ విమర్శించారు. సన్న బియ్యంతో పాటు మరో 9 నిత్యావసర వస్తువుల కిట్ ను ప్రజలకు త్వరలోనే అందించనున్నట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ కు ఇక భవిష్యత్తులో పుట్టగతులు ఉండబోవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, సీనియర్ నేత తూము వేణు, దండగుల యాదగిరి, గోపిశెట్టి రాఘవేంద్ర, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, ఎజాచ్, శివ చౌదరి, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## శ్రీ అతీనా అకాడమీ స్కూల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి సాయిబాబా కాలనీలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ను ప్రారంభించారు..అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను వీక్షించి వారిని అభినందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే భద్రపరిచి ఉంటుందని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు.. శ్రీ అతీనా అకాడమీ స్కూల్ వ్యవస్థాపకులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కత్తి శ్రీకాంత్, నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,రాముగౌడ్, కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, బైరి శివకుమార్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, శేషాద్రి యాదగిరి, సాయి యాదవ్, సదానందం పాటు తదితరులు పాల్గొన్నారు..




## ఓల్డ్ బోయిన్పల్లిలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

కంటోన్మెంట్, ఏప్రిల్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను, ఓల్డ్ బోయిన్ పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్, స్థానిక బిఆర్ఎస్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు దండుగుల యాదగిరి, బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి, హాజరై దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం... నిజాం, రాజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన యోధుడు దొడ్డి కొమురయ్య అని గుర్తు చేసుకున్నారు.. సర్ధార్ సర్వాయి పాపన్న తర్వాత నిజాం నియంతృత్వాన్ని ఎదిరించిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కీర్తించారు. మహనీయుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒకరు కృషి చేయాలని, ఆయన చూపిన బాటలలో నడవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రే జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, ఇర్ఫాన్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, మిరాజ్, మక్కాలా సత్యనారాయణ, బాలరాజు, పోచయ్య, రాజు గౌడు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లల రాజేందర్, అస్లం సోపి, దొడ్డి కొమరయ్య విగ్రస్థాపన కమిటీ సభ్యులు దుబాయ్ మల్లేష్, పరివేద కుంటయ్య, కనకరాజు, రాజయ్య, లింగం, పోచయ్య, బండారి తిరుపతి, ఎనుగుల యాదగిరి, ఐలేష్, సంపత్, ఎస్. రాజు, గౌడ సదానంద, కడారి శీను, పర కుమార్, గడ్డం ఐలయ్య, సంతోష్, కిరాక్ శీను, శిరీష్, ఎఫ్ జెడ్ శీను, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం

### ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్




కూకట్‌పల్లి, ఏప్రిల్ 3(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని చెరువులు, నాళాల అభివృద్ధికి సంబంధించి గతంలో నిధులు మంజూరయ్యి పనులు ప్రారంభించిన వాటిని త్వరితగతిని పూర్తిచేసే విధంగా.. అలాగే రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునే విధంగా ఉండాలని చర్చించారు.. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా నియోజకవర్గంలోని తొమ్మిది చెరువులు నాళాలు అభివృద్ధి చేసేటప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇందులో భాగంగా సున్నం చెరువుకు కల్వర్టు నిర్మించాలని అక్కడున్న స్థానికులకు సరైన ఏర్పాట్లు చూడాలని సూచించారు... అలాగే ఐడియల్ చెరువు నుంచి కూకట్ పల్లి డిపో వరకు నాలా అభివృద్ధి పనులను పర్యవేక్షించి దానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మూసాపేట సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ నాలా వద్ద అక్కడ నిరుపేదలకు ఇబ్బంది లేకుండా స్థలాన్ని సేకరించి కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు ... బోయిన్పల్లి అస్మత్ పేట చెరువుకు సంబంధించి రోడ్డు నిర్మాణం చేపట్టి చెరువుసుందరీకరణం చేయాలని తెలిపారు.. ఈ సందర్భంగా స్థానికంగా ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టిడిఆర్ విషయంలో కానీ ,స్థల సేకరణ విషయంలో కానీ సమస్యలు తలెత్త కుండా అన్ని విభాగాలు మరియు సంబంధిత ఓనర్లతో చర్చించి పనులు చేపట్టాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్, పండాల సతీష్ గౌడ్ , ముద్దమ్ నరసింహ యాదవ్ ,పగుడాల శిరీష బాబురావు ,మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ , ఎస్ఎన్ డీపీ, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు..



## సీఎం రిలీఫ్ ఫండ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.3,39,000/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 15 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సీనియర్ నాయకులు ఉట్ల శ్రీహరి, గణేష్ మరియు నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెస్ స్కీం సమస్యలు పరిష్కరించేందుకు నెలరోజుల అదనపు గడువు ఇవ్వాలని కోరిన కోలా రవీందర్ ముదిరాజ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3( వాయిస్ టుడే) గత నెల రాష్ట్ర ప్రభుత్వం ఎల్లారెస్ స్కీంను ప్రవేశపెట్టి రిజిస్ట్రేషన్ శాఖకు అనుసంధానం చేయడంతో చాలామంది తెలిసి తెలియక సర్వర్ పనిచేయక రిజిస్ట్రేషన్ జరగలేదు మరియు అందులో గిఫ్ట్, ఏ, జి, పి, ఏ చేసుకోవ్వలంటే, ఆన్ లైన్ లో ఎల్లరెస్, డబ్బులు, తీసుకో లేదు చాలామంది ముందుకు రాలేదు కావున, సాఫ్ట్ వేర్, సంవరిచి,గతంలో, 1000,10,000,చెల్లి నవరికి, ఇంకా, వక నెల, అవకాశం, ఇచ్చిన చో, పాట్ల, యజమానులు, ముందుకు వస్తారని తెలియజేయడం జరుగుతుంది, సామాజిక, పర్యవరణ, ప్రేమికుడు,కోలా ,రావేందర్ ముదిరాజ్ ప్రభుత్వం ని, కోరుకుంటూ, ప్రకటన చేశారు.



## వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ప్రముఖ వ్యక్తులకు సన్మానం

### - టీపీసీసీ అధికార ప్రతినిధి, సీఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం.

కూకట్‌పల్లి, ఏప్రిల్ 3(వాయిస్ టుడే) సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి,సీఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారి మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకుని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీసోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కండల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ తదితలులు పాల్గొన్నారు.




## కూకట్‌పల్లి జనసేన పార్టీ ఆఫీస్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 3(వాయిస్ టుడే): ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ని పురస్కరించుకుని కూకట్ పల్లి 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ఏప్రిల్ 3 న, మరాఠా యోధుడు రాజు యుద్ధభూమిలో శౌర్య సాహసాలకు గుర్తుగా జరుపుకుంటారన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు మరియు వీర యోధుడు. అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు మరియు రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడని, అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా "పర్వత ఎలుక" అని పిలుస్తారని అన్నారు. శివాజీ మహారాజ్‌కి రామాయణం మరియు మహాభారతం గురించి చాలా తెలుసు మరియు ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , భోగాది వెంకటేశ్వరరావు ,వేముల మహేష్ ,కాలిగినీడి ప్రసాద్ , ఆత్మూరి మోహన్ , పాదం సూర్య , మండల రమేష్ ,శేఖర్ ,మారుతి ,పులగం సుబ్బు , వీరమహిళ యాళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో సర్వదేవత మూల మంత్ర జపంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,గండిమైసమ్మ గణేష్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సర్వదేవత మూల మంత్ర జపంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు...అనంతరం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబోయే శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి, నాగదేవత,నవగ్రహాలను దర్శించుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. శ్రీ వీరాంజనేయుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్,మల్లేష్ యాదవ్, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, పూలెందర్ రెడ్డి, సుజిత్, మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, ౦4 ఏప్రిల్ 2025

## రెండు లక్షల 60 వేల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన సురేందర్ రావు కుమార్తె కీర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 60 వేల రూపాయల విలువైన ఎల్ఓసి నీ కీర్తి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాణిక్ ప్రభు, శ్రీ రాములు, రాజన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- దొడ్డి కొమరయ్య జీవిత ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోని ముందుకు పోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జీవితం మొత్తం కూడా ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, వారు అతి పేద కుటుంబం నుండి రైతాంగ సాయుధ పోరాటానికి నైజాం ప్రభుత్వంలో ముందుండి పోరాడారని,వారి పోరాటాన్ని నేటి తరానికి తెలియజేసి వారి జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే ఎంత అపజయాన్ని అయిన సాధించ వచ్చని, భవిష్యత్తులో బావి తరాల పౌరులుగా నిలుస్తారన్నారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ రైతాంగ పోరాటంలో నైజాం ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాటంలో నిలిచారన్నారు. స్వాతంత్రం రావడానికి వారు ఎన్నో పోరాటాలు చేసి వారు బాధ్యత వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, స్టేట్ టిజేఏసీ ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి , కుల సంఘ నాయకులు, వివిధ శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.



## తాత నగర్‌లొ సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించిన భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలో నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేద ప్రజలకు సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా 12 13 29 వార్డులో రేషన్ షాప్ నెంబర్ 7 గౌరవ కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్,తంగల్లపల్లి రవికుమార్,బర్రె జాంగిర్,పోత్నక్ ప్రమోద్ కుమార్, గుర్రాల శ్రీనివాస్, హెరికర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 12,13, 29 పేరుపేరునా వార్డు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి నిరుపేదలకు ఉగాది కానుకగా అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బోనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న హుస్సేనాబాద్ 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బర్రె నరేష్ తదితరుల దృశ్యం.**

## రుద్రారం గ్రామ తోషిబా పరిశ్రమ యజమాన్యం సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు 3 అంగన్వాడి సెంటర్ వంట పరికరాలను అందజేశారు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: సంగారెడ్డి జిల్లా, పటాన్ నియోజకవర్గం పరిధిలోని రుద్రారం గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీఓ హరి శంకర్ గౌడ్, ఈవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తోషిబా పారిశ్రామిక యజమాన్యం సహాయ సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు, అంగన్వాడిలకు, ప్రాథమిక హెల్త్ సెంటర్లకు సంబంధించిన సామాగ్రిని అందజేసిన తోషిబా ఎలక్ట్రికల్ లిమిటెడ్ కంపెనీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మండల స్పెషల్ అధికారి హరిశంకర్ గౌడ్,సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నె రాజు, హరి ప్రసాద్ రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఇరువురు మాట్లాడుతూ తోషిబా మేనేజింగ్ డైరెక్టర్ మోటో, జనరల్ మేనేజర్ రామకృష్ణ మరియు తోషిబా సిఎస్ఆర్ నిధుల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో 22 సీసీ కెమెరాలను, పిల్లలు కూర్చోడానికి స్కూల్ బల్లలు, కంప్యూటర్స్, అంగన్వాడి సెంటర్లకు వంట సామాగ్రిని, ప్రాథమిక హెల్త్ సెంటర్ కు శుద్ధి చేసే త్రాగు నీరు యంత్రాన్ని అందజేశారు.విద్యార్థి విద్యార్థినిలకు స్కూల్ యూనిఫామ్ అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని రుద్రారం గ్రామంలో చదువుకున్న విద్యార్థులు ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏ సిఎస్ చైర్మన్ పాండు, ఎంపీటీసీలు మన్నే రాజు, హరి ప్రసాద్ రెడ్డి మరియు పాలకమండలి తోషిబా పరిశ్రమ యాజమాన్యానికి శాలువాతో ఘనంగా సన్మానించారు.తోషిబా పరిశ్రమ యాజమాన్యం సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోషిబా యజమాన్యం మరియు ఎంపీఓ హరిశంకర్ గౌడ్, ఈవో రాజ్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నె రాజు, హరి ప్రసాద్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రాథమిక హెల్త్ సెంటర్ డాక్టర్లు అంగన్వాడి సెంటర్ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి మహిళ పడి ఉండటం చూసి గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మరియు 108 సిబ్బంది వచ్చి పరిశీలించగా మహిళ చనిపోయిందని చెప్పి చెప్పడంతో %వీణ=% ఫౌండేషన్ సభ్యుల సహకారంతో మహిళకు అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి గురువారం మహిళకు సంబంధించి ఎవరు రాకపోవడంతో, %వీణ=% ఫౌండేషన్ అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ గారు ఆర్థిక సహకారాన్ని అందించారు.



## సన్న బియ్యం పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు

ఖమ్మం ఏప్రిల్ 03 ( వాయిస్ టుడే) రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక తీసుకొని పేద ప్రజల ఆకలి తీర్చడానికి పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమం లో పాల్గొన్న మండల అధ్యక్షులు వాంకుడోత్ దీప్లా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న ఎన్నికల మ్యానిఫెస్టోలు లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది అని తెలియపరిచారు. ఈ పథకం ద్వారా సన్న బియ్యం పొందిన తెలంగాణ పేద ప్రజలందరూ హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ మాజీ సర్పంచ్ వాంకుడోత్ విజయ దీపక్ నాయక్ మంచుకొండ యాదవ సంఘం సెక్రెటరీ శ్రీనివాసరావు యూత్ అధ్యక్షులు బానోతు ఉపేందర్ నాయక్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద ప్రభాకర్ రైతు సంఘం అధ్యక్షులు బద్రు నాయక్ గ్రామ పెద్దలు రాందాస్ నాయక్ భూక్య లింగ నాయక్ రేషన్ డీలర్ మందడపు రామచంద్రయ్య కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు అరవపల్లి తిరుపతమ్మ భద్రమ్మ వీరన్న కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**పేటలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకి ప్లాట్లు**

**జర్నలిస్టులకు వరాల జల్లు కురిపించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి**




నారాయణపేట, వాయిస్ టుడే: నారాయణపేట నియోజకవర్గంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో పని చేస్తున్న విలేకరులు ఎలాంటి ఆదాయం లేకుండా నిస్వార్థంగా పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధితో పాటు, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్దంగా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్లాట్లు ఇచ్చే విధంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తున్నామని తెలిపారు. దీనితోపాటు నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఎప్పటికి ఎప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడు తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో చదువుకు దూరమైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం, పేదల వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల్లో నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**ప్రెస్ క్లబ్ కు టీవీ కుర్చీల అందజేత**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ కు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి టీవీ, కుర్చీలు ఫ్యానును ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, తిప్పన్న, శివరాజ్, నరసింహనాయుడు, వై.సంతోష్, హనుమంతు, అశోక్, నందకుమార్, చామకూర నగేష్, ఐజేయు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, టియుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీనురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉత్తమ దైవజనుడు సేవ అవార్డు అందుకున్న డాక్టర్ బాలస్వామి



ఖమ్మం, ఏప్రిల్ 3 ( వాయిస్ టుడే): ఖమ్మం పట్టణానికి చెందిన సుజన్రాయ్ మినిస్ట్రీస్ ఫౌండర్ , నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బాలస్వామి నేలాల మణుగూరులో సీయోను బైబిల్ కళాశాల 30వ వార్షికోత్సవంలో ఉత్తమ దైవజనుడు సేవ అవార్డు ను హౌస్ ఆఫ్ హోప్ మినిస్ట్రీస్ ఫౌండర్ బిషప్ జె స్టీవెన్ చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవ అవార్డు గ్రహీత సుజన్రాయ్ మినిస్ట్రీస్ ఫౌండర్ డాక్టర్ బాలస్వామి నేలాల ను ఖమ్మం జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు మంద తిమోతి , గౌరవ అధ్యక్షులు వేమన సత్యం , ప్రధాన కార్యదర్శి రాంబాబు , ఖమ్మం జిల్లా మహాసేన అధ్యక్షుడు మంద సంజీవరావు , మహాసేన ఖమ్మం పట్టణ అధ్యక్షులు నందిపేట అభిషేక్ లు అభినందనలు తెలియజేశారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు . ఉత్తమ సేవా అవార్డు కు నన్ను ఎంపిక చేసుకున్నందుకు బిషప్ స్టీవెన్ కు అలాగే సహకరించిన మంద తిమోతి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ డా.కడియం కావ్య

**రహదారుల అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి**

**భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయలని వినతి**

**ఎంపీ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధితో పాటు వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి ఎంపీ కావ్య వినతిపత్రం సమర్పించారు. %చీఎ%-163 జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని నిడిగొండ, రఘునాథ్ పల్లి, చాగల్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో గ్రామస్తులు వివిధ అవసరాల నిమిత్తం రోడ్డు దాటుతుండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాదచారులకు ఉపయోగపడేలా ఆయా గ్రామల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందని వెల్లడించారు వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు



చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జనగామ ROB నుండి కరుణపురం వరకు అన్ని గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేశారని కానీ ఆ డ్రైనేజీలోని నీరు బయటకు వెళ్లకుండా గ్రామాల్లోకి వస్తుందని, కావున డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని కోరారు. వరంగల్ - జనగాం ఎంట్రీ పాయింట్ వద్ద నాలుగు రోడ్లను కలిపే జంక్షన్ పాయింట్ ఉందని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ట్రాఫిక్ భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకుని జంక్షన్ పాయింట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. NH-163ని దాటే జనగామ సూర్యాపేట నేషనల్ హైవే ఆర్ఓబీ వద్ద ఉన్న అప్రోచ్ రోడ్లు చాలా ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో ఆయా పాయింట్ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. అప్రోచ్ రోడ్ల విస్తరణ పనులు చేపట్టినందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు.

**భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలి..**

గనులు మరియు అడవులతో సహజ వనరులు సమృద్ధిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో పారిశ్రామిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నందున ట్రాఫిక్ పెరిగిపోయి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కార దిశగా భూపాలపల్లి పట్టణం చుట్టూ బైపాస్ రహదారిని 2024-25 వార్షిక ప్రణాళికలో చేర్చాలని మరియు దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని ఎంపీ కావ్య కేంద్ర మంత్రి గడ్కరీ ని అభ్యర్థించారు. దీంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు భూపాలపల్లి ప్రాంతం యొక్క పూర్తి ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంటనే డి.పి.ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారని ఎంపీ డాక్టర్ కావ్య తెలియజేశారు.

# యూనివర్సిటీలో లాఠీచార్జిని నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



తొర్రూరు, ఏప్రిల్ 3 వాయిస్ టుడే : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారని దీనిని నిరసిస్తూ గురువారం తొర్రూరు పట్టణంలో బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈసందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమీషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారు అని ఆరోపించారు.కేసిఆర్ కంటే ఎక్కువ నియంతృత్వ ధోరణిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి లోకాన్ని రేవంత్ రెడ్డి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విద్యార్థులు చదువుకొనే భూములను అమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి సిగ్గు చేటు అని తెలిపారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు విద్యార్థుల ఉసురు తాకి త్వరలో కూలిపోవడం ఖాయమని తెలిపారు.హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ,పచ్చని చెట్లు ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మూగజీవాలు పర్యావరణ,జీవ వైవిధ్యం కలగలిసిన సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాత్రికి రాత్రే వందల జేసిబీలతో చదును చేయడం ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసి పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం సిగ్గు మాలిన చర్య అని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,విద్యార్థులపై లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం రూరల్ మండలం అధ్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకులు పప్పు శెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్,బొల్లు ప్రవీణ్,మచ్చ ఉదయ్,సెంట్రల్ యూనివర్సిటీ లో లాఠీచార్జి ని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారని దీనిని నిరసిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమీషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారు అని ఆరోపించారు.కేసిఆర్ కంటే ఎక్కువ నియంతృత్వ ధోరణిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని, తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారం కావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి లోకాన్ని రేవంత్ రెడ్డి చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, విద్యార్థులు చదువుకొనే భూములను అమ్ముకొని ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి సిగ్గు చేటు అని తెలిపారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు విద్యార్థుల ఉసురు తాకి త్వరలో కూలిపోవడం ఖాయమని తెలిపారు.హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ,పచ్చని చెట్లు ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మూగజీవాలు పర్యావరణ,జీవ వైవిధ్యం కలగలిసిన సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాత్రికి రాత్రే వందల జేసిబీలతో చదును చేయడం ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసి పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అడ్డుకునేందుకు వచ్చిన విద్యార్థులను విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడం సిగ్గు మాలిన చర్య అని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,విద్యార్థులపై లాఠీచార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,బీజేవైఎం రూరల్ మండలం అధ్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకులు పప్పు శెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్,బొల్లు ప్రవీణ్, ఉదయ్ రేవంత్ శ్రీకాంత్ ,బన్నీ, కరుణాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

తొర్రూరు, ఏప్రిల్ 3 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పట్టణ కేంద్రంలోని రేషన్ షాపులలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన 6 గ్యారంటీలను నేరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కాంతాల సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, కిషన్ యాదవ్, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్, మనోహర్,జలగం వెంకన్న, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,రేషన్ డీలర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను యూవత సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 03 : తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహాక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.



# లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరతపై గళమెత్తిన ఎంపీ కావ్య

**కాజీపేట, సికింద్రాబాద్ డివిజన్ల పట్ల రైల్వే అధికారుల పక్షపాత ధోరణి**

**కాజీపేట లోకో రన్నింగ్ సిబ్బంది అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలింపు**

**కాజీపేట లోకో రన్నింగ్ డిపోలో ఖాళీ పోస్టుల భర్తీకై చర్యలు చేపట్టాలి**

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

కాజీపేట, వాయిస్ టుడే: దక్షిణ మధ్య రైల్వేలో అతిపెద్ద డిపోగా ఉన్న కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని వివిధ కారణాలతో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరత పై ఎంపీ గళమెత్తారు. గత 15 ఏళ్లలో 500 మందికి పైగా ఉద్యోగులను స్థానికత వివిధ కారణాలతో రైల్వే అధికారులు విజయవాడలోని ఒక చిన్న లోకో రన్నింగ్ డిపోకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను బదిలీ చేసారని తెలిపారు. ప్రస్తుతం కాజీపేటలో మంజూరైన 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం మళ్లీ కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్‌కు రైల్వే 184 కొత్త పోస్టింగ్‌లు మంజూరు చేసినప్పటికి, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఇప్పటికే 1100 మంది ఉద్యోగులు పనిచేస్తున్న విజయవాడ లోకో రన్నింగ్ డిపోకు కాజీపేట నుండి వీరందరినీ అక్కడకు తరలించడం ఆశ్చర్యకరం అన్నారు. ముఖ్యంగా కాజీపేట, సికింద్రాబాద్ డివిజన్ పట్ల రైల్వే అధికారులు పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తున్నారని ఎంపీ కావ్య విమర్శించారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి దయచేసి సమస్యను సానుకూలంగా పరిశీలించి, కాజీపేటలోని లోకో రన్నింగ్ స్టేషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య కోరారు.

## "పాటపై తూటా-పాలకుల అణచివేత" సభను జయప్రదం చేయాలి

### గద్దరన్న ప్రజలను మేలుకొలపాలని ప్రయత్నం చేశారు..



హనుమకొండ, వాయిస్ టుడే: గద్దర్ మీద తూటాలు పేల్చిన ఏప్రిల్ ఆరవ తారీఖున ఏర్పాటు చేసిన "పాటపై తూటా – పాలకుల అణచివేత" సభను జయప్రదం చేయాలని గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కోండ్ర నర్సింగరావు పిలుపునిచ్చారు. హన్మకొండలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దరన్న ప్రజలను మేలుకొలపాలని ప్రయత్నిస్తే, పాలకులు కాల్పులు జరిపారని అన్నారు. ప్రశ్నించే వాళ్లను అణచివేయాలని పాలకులు అనేక విధాలుగా ప్రయత్నిస్తారని గద్దర్ ఉదంతం చాటి చెప్పిందని, ఆ సంఘటన జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలని నర్సింగరావు కోరారు. ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ కమిటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ జిలుకర శ్రీనివాస్, గద్దర్ కమిటీ కార్యదర్శులు ఎబినైజర్, కె.యు జాక్ నాయకులు మంద వీరస్వామి, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, అర్జున్, సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు నలిగంటి చంద్రమౌళి, విసికె వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి, బిఎల్ఎఫ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రుర్ డిపోని సందర్శించిన రీజినల్ మేనేజర్ విజయభాను

వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 3: తొర్రూరు డిపో గ్యారేజ్ లో ఉద్యోగులు ఆరోగ్యాలు సరిగ్గా చూసుకొని ఎవరి పనులు వాళ్ళ సమర్థవంతంగా నిర్వర్తించాలని ఏలాంటి బ్రేక్ డౌన్లు లేకుండా చూసుకోవాలని రీజినల్ మేనేజర్ విజయభాను కోరారు అలాగే తొర్రూర్ బస్టాండ్ ను సందర్శించి ప్రయాణికులకు ఇలాంటి ఇబ్బందులు కు గురికాకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. డిఎం పద్మావతి , ఏలాంటి బ్రేక్డౌన్లు జరగకుండా డిపో ను సమర్థంగా నడిపిస్తున్నారని కొనియాడారు... ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ , రమేష్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

పెద్దవంగర, ఏప్రిల్ 4 (వాయిస్ టుడే): ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని పల్లె దవాఖాన వైద్యురాలు కడారి సభితారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని అవుతాపురం హెల్త్ సబ్ సెంటర్ కు గ్రామానికి చెందిన దాతలు వెలపాటి సులోచన, ఎండీ జరీనాబేగం ఇద్దరు కలసి తమ సొంత ఖర్చులతో ఫ్యాన్, గోడ గడియారం వితరణ చేశారు. ఈ సందర్భంగా సభితారాణి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, గ్రామస్తులు తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దూసరి జ్యోత్స్న, ఆశాలు సరిత, సామ్రాజ్యం, గద్దల సోమయ్య, మార్గం వెంకన్న పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ సత్యశారద**

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 03 : ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వరంగల్ తహసీల్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ ప్రజా సేవా కార్యక్రమాలు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు సేవలు అందించే విధానం తదితర అంశాలను పరిశీలించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరకాస్తూ చేసుకొనుటకు యువకులకు అవసరమైన పలు రకాల ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఏమైనా ఆన్లైన్ సైట్ సమస్య ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యాలయ సమీపంలో జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు అధిక రుసుము వసూలు చేస్తున్నాడని కలెక్టర్ దృష్టికి ప్రజలు తీసుకురాగా నేరుగా నిర్వాహకునితో మాట్లాడి సరసమైన రుసుము వసూలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.




## సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవం

తొర్రూరు, ఏప్రిల్ 3 వాయిస్ టుడే : సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ..... వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మండలంలోని కస్నా తండాలో నీరు అందక పొలాలు ఎండిపోయాయని బిజెపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేశారని, మండలంలో పంటలు ఎండిపోకుండా ఎమ్మెల్యే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందించారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోకపోతే నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు మోకాటి వెంకన్న, వెన్నెం సోమిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర మల్లారెడ్డి, వెంకన్న యాదవ్, ఎనగందుల శ్రీనివాస్, రమేష్, బానోత్ నరసింహ నాయక్, మురళి నాయక్, మధుసూదన్, భగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 4 ఏప్రిల్ 2025

## నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించింది

**నిర్వాసితుల పునరావాసానికి సమగ్ర ప్రణాళిక ఆచరిస్తున్నారా..?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 3 ( వాయిస్ టుడే ) : నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించిందో తెలపాల్సిందిగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. నిర్వాసితుల పునరావసం కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించి..ఆచరిస్తున్నారా అని అడిగారు. దీనికి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్.పాటిల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

కేంద్ర జల శక్తి మంత్రి.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపిన వివరాలు ఇలా..

భారత ప్రభుత్వం 1980లో జాతీయ దృక్పథ ప్రణాళిక (ఎన్ పీపీ)ని రూపొందించి, నదులను అనుసంధానం చేసే (ఐఎల్ ఆర్) పనిని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్ డబ్ల్యూడీ ఏ) కి అప్పగించింది.

30 ఐ ఎల్ ఆర్ ప్రాజెక్టులు, పెనిన్సులర్ కాంపోనెంట్ కింద 16 లింక్ ప్రాజెక్ట్‌లు మరియు హిమాలయన్ కాంపోనెంట్ కింద 14 గుర్తించబడ్డాయి. జాతీయ దృక్పథ ప్రణాళిక కింద ఉన్న 30 ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్‌లలో, 11 లింక్ ప్రాజెక్ట్‌ల యొక్క వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు, 26 లింక్ ప్రాజెక్ట్‌ల సాధ్యాసాధ్యాల, మొత్తం 30 లింక్ ప్రాజెక్ట్‌ల ప్రీ-ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయి.

ఐదు ప్రాజెక్ట్‌లు ప్రాధాన్యత లింక్ ప్రాజెక్ట్‌లుగా గుర్తించబడ్డాయి.

అవి..కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్, గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్ట్ (3 లింక్‌లను కలిగి ఉంటుంది) మరియు సవరించిన పర్బతి-కలిసింద్-చంబల్ (మార్పు చేయబడిన పీకేసీ) లింక్ ప్రాజెక్ట్. కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్ మొదటి ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్, దీని అమలు ప్రారంభమైంది.

ఇక.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి గోదావరి (ఇచ్చంపల్లి) - కృష్ణా (నాగార్జున సాగర్) లింక్, ప్రత్యామ్నాయ గోదావరి (ఇచ్చంపల్లి)-బీ. కృష్ణా (నాగార్జున సాగర్) లింక్.. ప్రాజెక్ట్ నివేదికలు పూర్తయినట్లు తెలిపారు.

ప్రాజెక్ట్ ప్రభావిత ప్రజల స్థానభ్రంశం మరియు వారి పునరావాస సమస్యలను వివరణాత్మక అధ్యయనంతో వేగవంతంగా- పరిష్కరిస్తున్నాం.

భూ సేకరణ, మరియు భూ పరిహారం చట్టం అమలు చేస్తూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షిస్తూ నిర్వహిస్తున్నట్లు వివరించారు.




## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వదులుకునేది లేదు యుద్ధానికి సిద్ధమే

**రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలి - ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్**

**హెచ్ సి యు భూములను , అడవులను పరిరక్షించుకుందాం**

ముదిగొండ మండలం ఏప్రిల్ 3 వాయిస్ టుడే : గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా ముదిగొండ లో ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడంతో ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో నిర్బంధాలు ఉండవని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ప్రజాపాలనలో ప్రజలకు విద్యార్థులకు గోడును వెలిబుచ్చే అవకాశం కల్పిస్తామని సింహాసనం ఎక్కి గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను లాక్కునే ప్రయత్నం చేయగా దానిని విద్యార్థులు అడ్డుకుంటే అర్ధరాత్రికి రాత్రే విద్యార్థులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యఅని మండిపడ్డారు అదేవిధంగా విద్యార్థుల ఫోన్లు లాక్కొని విద్యార్థులను రిమాండ్ కు తరలించడం అనేది హేయనీయమైన చర్య అని అన్నారు తక్షణమే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాలని అన్నారు

# రైతులు నేరుగా రైతుబజార్‌లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు

**రైతు బజార్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ -3 ( వాయిస్ టుడే ): రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.



మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లిలో షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైన పూరిగుడిసె చలించిపోయిన ఎమ్మెల్యే

**తక్షణ సాయం కింద 5000 అందజేసిన ఎమ్మెల్యే**

**50,000 ఎక్స్ గ్రేషియా ప్రకటించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 3: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని టేకు శంకరయ్య పద్మ దంపతులు ఇల్లు లేక పూరి గుడిసె వేసుకొని జీవిస్తున్నారు. గురువారం ఉదయం షార్టు సర్క్యూట్ వల్ల పూరిగుడిసె మొత్తం అంటుకొని ఇంట్లో ఉన్న వస్తువులు ఫ్యాన్, బీరువా, మంచాలు తదితర వస్తువులు మొత్తం దగ్ధం కాగ బీరువాలో దాచుకున్న నగదు తో పాటు బంగారు వెండి ఆభరణాలు, దుస్తులు మొత్తం దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దగ్ధ మైన పూరి గుడిసెను పరిశీలించి తక్షణ సాయం కింద 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు .అనంతరం బోయిన్పల్లి మండల కేంద్రంలో బియ్యం పంపిణీకి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ను తీసుకొని వచ్చి బాదితుల స్థితిగతులను వివరించడంతో వెంటనే జిల్లా కలెక్టర్ 50 వేల ఎక్స్ గ్రేసియా ను ప్రకటించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధితురాలు పద్మ మాట్లాడుతూ పేద కుటుంబమైన మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే తక్షణ సాయం ఇవ్వడంతో పాటు మాట ఇచ్చిన ప్రకారం జిల్లా కలెక్టర్ ను తీసుకోవడంతో తమకు 50000 రూపాయల ఎక్స్ గ్రెషియ ప్రకటించడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడేపల్లి సత్యం కు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు రుణపడి ఉంటామని అన్నారు



# మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ -03:( వాయిస్ టుడే ) పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బైరైహిత మామిడి పంటలను పరిశీలించారు. మామిడితోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎమైనా ఉందా, మామిడి పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడి కి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు .మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరంగా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నారు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివరాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలన్నారు.

గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో



జిల్లా కలెక్టర్ వెంట డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఏడీఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఏ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఉషా, జగదీశ్వర్, సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముల్కనూర్ ఎస్.ఆర్.కె ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 15వ వార్షికోత్సవం వేడుకలు

**విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోదించాలి**

**మాజీ ఎమ్మెల్యే అడిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి**

భీమదేవరపల్లి, ఏప్రిల్ 3,( వాయిస్ టుడే): విద్యార్థిని విద్యార్థులు తమ లక్షాలని నిర్దేశించుకొని అత్యున్నత శిఖరాలని చేరుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో పాఠశాల పేరు నిలబెట్టాలని సూచించారు. అలాగే క్రీడలు, విద్య ఇతర రంగాలలో రాణిస్తే గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ నెలకు ఒకసారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల పూరోభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. స్కూల్ కరస్పాండెంట్, ఛైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, స్కూల్ 15 వ, వార్షికోత్సవం విద్యార్థులతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పిల్లలకు ఇలాంటి ఈవెంట్స్‌తో ఎంతో ఆక్టివ్‌గా తయారవుతారని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో (2025-26) తమ స్కూల్‌లో నర్సరీ నుంచి 10 వ, తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు శనిగరం సదానందం, పచ్చునూరి సురేష్ మాట్లాడుతూ, ఇలా వార్షికోత్సవ వేడుకలు స్కూలు యాజమాన్యం నిర్వహించడం వల్ల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని అన్నారు.

యుకేజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు బుధవారం రోజు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో విద్యార్థులకు పట్టాలు, ధ్రువీకరణ పత్రాలను ముఖ్యఅతిథి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ట్రస్మ చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, మండల విద్యాధికారి సునీతరాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తమ పాఠశాలలో యూకేజి పిల్లలకు పిల్లలకు నిర్వహించిన కార్యక్రమాలను వారు సాధించిన విజయాలను విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేసి వారిని అభినందించడం జరిగింది.

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యానందిస్తున్న ఎస్ ఆర్ కె అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి గత 15 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి చెందుతూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడంలో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంత పాఠశాలలకు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నారని, అందుకు పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు.

భారతదేశంలోనే నాణ్యమైన విద్యకు "లీడ్" నిఖిల్ లీడ్ గ్రూప్ సీనియర్ అడ్వైజర్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి అందించాలని సంకల్పంతో "లీడ్" ఆడియో, వీడియో విజువలైజేషన్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "లీడ్" డిజిటల్ తరగతుల బోధనలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పీవీ మదన్మోహన్, హుస్నాబాద్ ట్రస్మా నాయకులు నరసింహారెడ్డి, కే నారాయణరెడ్డి, బుర్ర రాజేందర్, శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి హుజురాబాద్ ట్రస్మ నాయకులు రాజ్ కుమార్, కోటేశ్వర్, మహిపాల్ రెడ్డి భీమదేవరపల్లి ట్రస్మా నాయకులు యాదగిరి, రాజేశం, గోపాల్ రెడ్డి, నాయకులు వాసుదేవ రెడ్డి, సత్య భూషణ్ విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 3 : కామారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇచ్చారు. మండలానికి 5 సంఘాలకు కొనుగోలు బాధ్యతలు అప్పగించామని డీపీఎం రమేశ్ తెలిపారు. మండలంలోని తిమ్మక్ పల్లి(కె), కోటాల్ పల్లి, క్యాసంపల్లి తండా, రాఘవపూర్, గూడెం గ్రామాలకు కొనుగోలు కేంద్రాలు కేటాయించినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, తేమశాతం 17 ఉంటే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. దొడ్డు, సన్న రకం ధాన్యాలను వేర్వేరుగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హెప్సిబా రాణి వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈవోలు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ నూతన డిఎం



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 3 : కామారెడ్డి ఆర్టీసీ డిఎంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న కరుణాశ్రీ గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. గతంలో పరిగే ఆర్టీసీ డిఎంగా పనిచేసే బదిలీపై కామారెడ్డి ఆర్టీసీ డిఎం గా పదవి బాధ్యతలు చేపట్టారు.

## ఆర్థిక సహాయం అందజేత



కోదాడ ,ఏప్రిల్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆర్యవైశ్య మహిళా సభ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కోదాడ శివారు ప్రాంతమైన తమ్మర గ్రామంలోని సుందరయ్య కాలనీ లో ఇటీవల కాలంలో ఆక్సిడెంట్ కు గురి అయి అనారోగ్యంతో బాధపడుతున్న అప్పన రామారావు కు 25116/- రూపాయల నగదు, 25.కె జి బియ్యం పలువురు దాతల సహకారంతో బాధితునికి సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్య మహిళా సభ అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి అందజేశారు. ముఖ్య అతిదు లు గా పాల్గొన్న వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకుల్ల చెన్నకేశవరావులు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలు తమవంతుగా మరియు దాతల సహకారం తో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మహిళా సభ అధ్యక్షురాలు గరిణే ఉమా మహేశ్వరి శ్రీధర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు , జిల్లా ఉపాధ్యక్షురాలు దోగుపర్తి హైమావతి శ్రీనివాసరావు ఓరుగంటి స్వాతి, అన్నం జయ, దివ్వెల సుప్రియ ,దోగుపర్తి అనిల్ కుమార్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**తమిళనాడులోని మధురై లో జరుగుతున్న సిపిఎం అఖిల భారత మహాసభలల్లో రాజకీయ రిపోర్టు ప్రవేశపెడుతున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి (వాయిస్ టుడే ప్రత్యేక ప్రతినిధి వైవి)**



## శంకర్‌పల్లి మున్సిపల్‌లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



చేవెళ్ల ... ఏప్రిల్ 3(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ మరియు మండలంలోని అన్ని గ్రామాలలో దొడ్డి కొమరయ్య కురుమ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం శంకర్ పల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో అన్ని గ్రామాల నుండి విచ్చేసిన కురుమ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు భగత్ సింగ్ గా పేరు పొందిన దొడ్డి కొమురయ్య కురుమ ను గుర్తు చేసుకుంటూ దొడ్డి కొమరయ్య కురుమ విగ్రహాన్ని శంకర్ పల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసుకొని కురుమల ఐక్యతను చాటి చెప్పేలా ఉండాలని శంకర్ పల్లి మున్సిపల్ మరియు మండల కురుమలు సూచించారు.

## నూతన డిఎస్పీని కలిసిన సూర్యాపేట టౌన్ సిఐ, ఎస్ఐలు



సూర్యాపేట ,ఏప్రిల్ 3(వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ పార్థసారథిని సూర్యాపేట సీఐ వీర రాఘవులు, ఎస్సైలు ఏడుకొండలు, సాయిరాం, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుని.. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

## పల్లె చెరువులోకి ఎల్లమ్మ చెరువు నీటిని తూము ద్వారా విడుదల

**పంట పొలాలు నష్టపోతామని బాధపడుతున్న రైతులు**

**పట్టించుకోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ కాంట్రాక్టర్**

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 4 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నుండి మొదటి తూము ద్వారా పల్లె చెరువులోకి ఎల్లమ్మ చెరువు సుందరి కరణ పేరిట సదరు కాంట్రాక్టర్ నీరు వదలడంతో రైతులు పల్లె చెరువు కింద పల్లె చెరువు లోపల వరి పంట వేసుకున్న వారు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. పల్లె చెరువు నిండితే చెరువు లోపల ఒక పసలు పంట వేసుకున్న వారు తీవ్రంగా నష్టపోతారు. అదేవిధంగా చెరువు కింద ఉన్న దాదాపు 100 ఎకరాలు జాలు పుడితే మళ్ళీ చైన్ మిషన్లతో కోయించుకోవలసి ఉంటుంది. ఇప్పుడు ఎకరానికి మూడు వేల రూపాయలు కోత ఖర్చు వస్తుంది. కానీ చెరువు నిండిన తర్వాత జాలు వస్తే మాత్రం ఎకరానికి దాదాపు పదివేల రూపాయలు రైతుకు ఖర్చు వస్తుంది. చెరువు ఇంకా నెల తర్వాత నింపితే ఎవరికీ ఇబ్బంది ఉండదు. కానీ కాంట్రాక్టర్ వారి సుందరీకరణ పనుల కొరకు రైతులను ఇబ్బంది పెడుతున్నారని నిన్న ఫోన్ ద్వారా హుస్నాబాద్ ఇరిగేషన్ ఈ గారిని, ఏఈ గారిని బీఎస్పీ పార్టీ పక్షాన సంప్రదించడం జరిగింది. స్పందించిన అధికారులు ఈరోజు జెసిబి ద్వారా మట్టితో తూములోకి నీరు రాకుండా మూసి వేయడం జరిగింది. బిఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి, పచ్చిమట్ల రవీందర్ గౌడ్.



## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 3 : బోయినపల్లి మండల కేంద్రం తోపాటు విలాసాగర్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విలాసాగర్ లో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల కనకయ్య, గుంటి శంకర్ , బండారి రాములు , గుంటి తిరుపతి, బండారి రాజమల్లు, గుంటి శేఖర్, గుంటి అనిల్, సంబ పరశురాములు, రాజు,పలువురు పాల్గొన్నారు



## రేషన్ డీలర్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 3: బోయినపల్లి మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి కమిషన్ కేవలం ఒక క్వింటాలకు 140 రూపాయలు కమిషన్ ఇస్తున్నారని రేషన్ సరుకులకు పంపిణీ చేయుచున్నామని హమాలీ కర్చు, రెంటు మొ దలగునవి సమస్యలు ఉన్నావని అన్నారు. రేషన్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం సభ్యులు నరసయ్య ,రాజయ్య, వెంకటరెడ్డి, నిర్మల ,భాస్కర్, అమ్మాయి ,మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రశంస పత్రాన్ని అందుకున్న మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



జమ్మికుంట ఏప్రిల్ 3 (వాయిస్ టుడే): రాష్ట్ర స్థాయి కమిషనర్ లతో C.D.M.A. శ్రీదేవి అధ్యక్షతన హైద్రాబాద్ M.C.R.H.R.D. లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు C.D.M.A. టి కె శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని, ఎల్లప్పుడు ఉత్తమా ప్రతిభ కనబరుస్తున్నందున అవార్డ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మా మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంఘాల నేతల సహకారంతో ఇంత గొప్ప ప్రశంస పత్రాన్ని అందుకోగలిగామని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి పేదవారికి నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించాలి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల.. ఏప్రిల్ 3(వాయిస్ టుడే)నవాబ్ పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 20 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

